# ప్రజాశక్తి

శుక్రవారం 31 జనవరి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

# రాజధానికి కేంద్రం గ్రాంటు ఇవ్వాలి

- అప్పుల రాజధానితో ప్రజలపైనే భారాలు
- సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి
- రాష్ట్ర మహాసభ జాతాకు పలు చోట్ల ఘనస్వాగతం

ప్రజాశక్తి-గుంటూరు

రాజధాని నిర్మాణానికి నిధులను కేంద్రమే గ్రాంటుగా ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి డిమాండ్ చేశారు. నెల్లూరులో శనివారం నుండి జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభను పురస్కరించుకొని గత రాష్ట్ర మహాసభ జరిగిన తాడేపల్లి నుండి గురువారం ప్రారంభమైన 'రాజధాని నిర్మాణం – రాష్ట్ర అభివృద్ధి' జాతా మంగళగిరి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని మీదుగా గుంటూరు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతాకు ఘనస్వాగతం పలికారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో నేతాజి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం రాజధాని నిర్మాణం పూర్తి చేయలేకపోయిందని, ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం రాజధానిని పట్టించుకోలేదని అన్నారు. రాజధాని నిర్మాణానికి మోడీ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మట్టి, నీరు ఇచ్చి మోసం చేసిందని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా నిధులు వస్తాయనుంటే

జాతా నాయకులకు పూలతో స్వాగతం పలుకుతున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

అప్పుగా ఇప్పిస్తామని మళ్లీ మోసం చేశారని విమర్శించారు. అప్పుగా తీసుకుంటే ఆ భారం మళ్లీ ప్రజలపైనే పడుతుందన్నారు. అప్పులు కాకుండా గ్రాంటుగా ఇవ్వాలని, భవిష్యత్‌లో రాజధాని మార్పు విషయంలో ఎవరూ ఆలోచన చేయకుండా చట్టం చేయాలని, రాజధాని నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఏడు నెలలు దాటిందని ఇప్పటికీ హామీలు అమలు చేయకపోగా, ప్రజలపై భారాలు మాత్రం మోపుతున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచారని, మద్యం పాలసీ, ఇసుక విధానంపై ఇచ్చిన

2లో

## అప్పుల రాజధాని కాదు... ప్రజా రాజధానికావాలి

సిహెచ్ బాబూరావు - తాడేపల్లిలో ప్రారంభమైన సిపిఎం రాష్ట్ర మహాసభ ప్రచార జాతా

వార్త మెయిన్‌లో

చిలకలూరిపేట సభలో మాట్లాడుతున్న జాతా నాయకులు ఎం.రామస్వామి

ఉద్యమాల ద్వారా వచ్చిన విశాఖ ఉక్కును

# ఉద్యమాలతోనే కాపాడుకోవాలి

పల్నాడు జిల్లాకు చేరిన సిపిఎం జాతాకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉద్యమాల ద్వారా వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి ఉద్యమాల ద్వారానే కాపాడుకోవాలని సిఐటియు స్టీల్‌ప్లాంట్ జనరల్ సెక్రెటరీ ఎం.రామస్వామి అన్నారు. సిపిఎం రాష్ట్ర మహాసభ సందర్భంగా విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం విశాఖపట్నం నుంచి నెల్లూరుకు చేపట్టిన జాతా గురువారం పల్నాడు జిల్లా యడ్లపాడులో ప్రవేశించగా స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. జాతా నాయకులైన రామస్వామితోపాటు జి.శ్రీనివాస్, డి.గురప్ప, బి.మహేష్, సోమేష్, బి.రామ్మోహన్‌రావుకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి రెడ్‌సెల్యూట్ నినాదాలు చేశారు. అనంతరం జాతా నియోజకవర్గ కేంద్రమైన చిలకలూరిపేట పట్టణానికి చేరుకోగా అక్కడా ఘన స్వాగతం లభించింది. చౌత్రా సెంటర్ నుండి పోలీస్‌స్టేషన్ మీదుగా కళామందిర్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో రామస్వామి మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుతామనే హామీతో గెలిచిన కూటమి ప్రభుత్వం రూ.11440 కోట్ల ఉపయోగం లేని ప్యాకేజీతో సరిపెట్టిందని, కార్మికులకు ఇప్పటికే నాలుగు నెల్లుగా జీతాలివ్వలేదని, మరో మూణ్ణెల్లు ఆగాలంటున్నారని, ఇదెక్కడి అన్యాయమని ప్రశ్నించారు. తాజా ప్యాకేజీని జీతాలు, ఉత్పత్తికి కాకుండా బ్యాంకు అప్పులు తీర్చడానికి ఉపయోగించాలని చెబుతుండడం అన్యాయమని విమర్శించారు. బ్యాంకులను మోసం చేసి రూ.15 లక్షల కోట్లు ఎగ్గొట్టి తిరుగుతున్న కార్పొరేట్లను ఏం చేశారని నిలదీశారు. రూ.980 కోట్ల లాభాల్లో ఉన్న విశాఖ స్టీల్‌కు కేంద్రంలోని బిజెపి విధానాల వల్ల ఈ మూడేళ్లలోనే రూ.11 వేలకోట్ల నష్టం వచ్చిందని

2లో

## తండ్రిని కారులో తెచ్చి.. కాల్వలో తోసి..

ప్రజాశక్తి-ఈపూరు

వృద్ధాప్యంలో ఉన్న తండ్రి రుణం తీర్చుకోవాల్సింది పోయి భారంగా మారాడంటూ కుమారుడే హతమార్చాడు. మండల కేంద్రమైన నూజెండ్లకు చెందిన గంగినేని కొండయ్య (85)కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలున్నారు. భార్య రెండేళ్ల క్రితం చనిపోగా పెద్దవాడైన గంగినేని వెంకటేశ్వర్లు వద్ద ఉంటున్నాడు. అయితే తండ్రి సంరక్షణను భారంగా భావించిన వెంకటేశ్వర్లు గురువారం అతన్ని కారులో

2లో

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

## 3, 4, 5 తరగతుల తరలింపు ఆపాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోని 3, 4, 5 తరగతులు మరొక ప్రాథమిక పాఠశాలకు తరలించి, మిగిలిన 1, 2 తరగతుల్ని ఫౌండేషన్ స్కూల్‌గా మార్చే విధానాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని యుటిఎఫ్ జిల్లా

2లో

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

- ఓడరేవులకు యథేచ్ఛగా తరలింపు
- నిల్వ ఉంచాలంటూ డీలర్లపై మాఫియా వత్తిడి
- కూటమి ప్రభుత్వంలో పెరిగిన అక్రమ వ్యాపారం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేషన్ మాఫియా కొత్త పుంతలు తొక్కుతుంది. జిల్లా నుంచి కాకినాడ పోర్టుకు యథేచ్ఛగా లారీల్లో రేషన్ బియ్యం తరలిపోతున్నాయి. గత ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వం రేషన్ మాఫియా దందా మరింత విస్తరించింది. విశేషం ఏమంటే నిత్యావసర సరుకులు అందించే రేషన్ వాహనాల (ఎమ్‌డియు) వాహనదారులను గుప్పిట్లో పెట్టుకున్న మాఫియా ఇప్పుడు డీలర్లను బెదిరించే స్థాయికి వెళ్లింది. కార్డుదారులకు అందించకుండా వాహనదారులు మాఫియాకు అందిస్తుండగా వీటిని మీ వద్ద నిల్వ ఉంచండి అంటూ డీలర్లకు వారు హుకుం జారీ చేస్తున్నారు. మా వద్ద ఉంచితే అధికారులు ఎవరైనా దాడి చేస్తే తమ డీలర్‌షిప్ పోతుందని డీలర్లు వాపోతుండగా

అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుబడిన రేషన్ బియ్యం బస్తాలు (ఫైల్)

చెప్పినట్టు వినకపోతే తామే కేసులు పెట్టిస్తామని గుంటూరులో డీలర్లను ఇద్దరు ప్రముఖులు బెదిరిస్తున్నారు. ప్రతినెలా 30వ తేదీ కల్లా తమ డిపోలకు వచ్చిన సరుకును వాహనదారులకు డీలర్లు అప్పగించాలి. వాహనదారులు వినియోగదారులకు బియ్యం ఇవ్వకుండా సొమ్ములు ఇచ్చేసి తిరిగి ఈ బియ్యంను డీలర్లకు

2లో

## తొమ్మిదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి- మాచర్ల

తొమ్మితో తరగతి విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణ సమీపంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో గురువారం జరిగింది. రాయవరం జంక్షన్ సమీపంలోని పాఠశాలలో వెల్దుర్తి మండలం లోయపల్లికి చెందిన పందిరి రాజశేఖర్(14) చదువుతున్నాడు. హాస్టల్‌లో ఉండే రాజశేఖర్ గురువారం ఉదయం యథావిధిగా స్కూల్‌కు వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో క్లాస్ నుండి బయటకు వెళ్లాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులు హాస్టర్‌రూంకు వెళ్లి చూడగా తాడుతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉన్నాడు. దీంతో ఉపాధ్యాయులకు

2లో

## ఎన్నికల కోడ్ అమలుకు పార్టీలు సహకరించాలి

నేటితో ముగియనున్న ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తు గడువు : కలెక్టర్

- 2 లో

# ఎన్నికల కోడ్ అమలుకు పార్టీలు సహకరించాలి

**నేటితో ముగియనున్న ఎమ్మెల్సీ ఓటు దరఖాస్తు గడువు : కలెక్టర్ నాగలక్ష్మి**

**ప్రజాశక్తి-గుంటూరు:** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఒ), జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. రాజకీయ పార్టీల నాయకులతో కలక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 29 నాటికి 2,06,225 మంది పురుషులు, 1,40,344 మంది మహిళలు, 45 మంది ట్రాన్స్ జెండర్స్ మొత్తం 3,46,614 మంది నమోదయ్యారని, వీరు ఓటేసేం దుకు వీలుగా 416 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు జనవరి 31వ తేదీ వరకు అవకాశం ఉందని, ఫిబ్రవరి 10వ తేది లోపు వాటిని పరిశీలించి సంబంధిత ఎన్నికల అధికారి డిస్పోజ్ చేస్తారని చెప్పారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాల్లో ప్రకటనలకు, మైక్‌అనౌన్స్మెంట్ కంటెంట్లకు అనుమతులు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ద్వారా తీసుకోవాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను, చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తామన్నారు. పబ్లిక్ స్థలాల్లో సమావేశాలు, ర్యాలీలు ఏర్పాటు చేసుకోవడానికి ఆర్ఒ వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. విద్యాసంస్థల వద్ద ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనాలు చేయరాదని, ఎన్నికల అంశాలకు ముడిపడివున్న అధికారిక పర్యటనలు, నూతన పథకాల అమలు వంటి ఓటర్లను ప్రలోభపరచే ప్రకటనలు చేయరాదని చెప్పారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతవారణంలో కొనసాగేలా రాజకీయపార్టీలు పూర్తి సహకారం అందించాలన్నారు. సమావేశంలో బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, బిజెపి నాయకులు సిహెచ్. కుమారగౌడ్, సిపిఎం నుండి వై.కృష్ణకాంత్, టిడిపి నుండి కె.శివరామయ్య, జనసేన నుండి గాదె వెంకటే శ్వరరావు, వైసిపి నుండి అత్తోట జోసఫ్, కాంగ్రెస్ నుండి బి.సునీల్, ఆప్ నుండి డాక్టర్ టి.సేవా కుమార్, జేసీ ఎ.భార్గవ్‌తేజ, డిఆర్ఒ ఖాజావలి పాల్గొన్నారు.

# రాజధానికి కేంద్రం గ్రాంటు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

హామీలు అమలు చేయలేదన్నారు. అమ్మఒడి, రైతుభరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత రవాణా తదితర సూపర్-6 హామీలు ఊసే లేదన్నారు. డిఎస్‌సి నోటిఫికేషన్‌కు అతీగతి లేదన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానించిన నేతలను రాష్ట్రంలో భుజాన మోస్తున్నారన్నారు. బిజెపికి రాజ్యాంగంపై, అంబేద్కర్‌పై గౌరవం లేదనాదని అమిత్‌షా వ్యాఖ్యల ద్వారా స్పష్టం అయ్యిందన్నారు. వీసీల నియామకంలో రాష్ట్రానికి ఉన్న హక్కులను కేంద్రం లాక్కుంటోందని, యుజిసి నిబంధనలనూ మార్చారని విమర్శిం చారు. ఆర్ఎస్ఎస్ వారిని, వారికి అనుకూలమైన వారిని వీసీలుగా నియమించుకునేందుకే ఈ కుట్రన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు సమస్యలు, విభజన హామీలు, ప్రభుత్వ విధానాలపై సిపిఎం రాష్ట్ర మహాసభలో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ

రూపొందించుకుంటామని చెప్పారు. సభలో ముందుగా ప్రజా నాట్యమండలి కళాకారులు ఎర్రజెండా గేయాలు అలపించారు. జాతాలో సిపిఎం రాజధాని ప్రాంత కార్యదర్శి ఎం.రవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు పాల్గొన్నారు.

# తండ్రిని కారులో తెచ్చి.. కాల్వలో తోసి..

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కించుకుని ఈపూరు మండలం భద్రుపాలెం వద్ద నాగార్జునసాగర్ కుడి కాల్వ వంతెన వద్దకు తీసుకొచ్చాడు. బ్రిడ్జిపై తండ్రిని దించి కాల్వలో తోసేశాడు. సమీపంలని దుకాణాల నిర్వాహకులు ఇది చూసి వెంకటేశ్వరావును పట్టుకొని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలిచ్చాడు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ ఎం.ఉమామహేశ్వరరావు అక్కడికి చేరుకున్నారు. అప్పటికే కొండయ్య నీటి ఉధృతికి కొట్టుకుపోవడంతో మృతదేహాన్ని బొమ్మరాజుపల్లి సమీపంలోని బ్రిడ్జి వద్ద గుర్తించిన స్థానికుల సాయంతో వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలిని వినుకొండ రూరల్ సిఐ కె.ప్రభాకర్ పరిశీలించి కేసు నమోదు చేశారు.

# 3, 4, 5 తరగతుల తరలింపు ఆపాలి : యుటిఎఫ్

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు యుటిఎఫ్ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి గురువారం వినతిపత్రం అందచేశారు. కళాధర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చిన ఫౌండేషన్ స్కూల్ విధానం రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఒకటి రెండు తరగతులు మాత్రమే ఉన్న పాఠశాలల్లో పిల్లలను చేర్చటానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపక మూసివేత దిశగా పయనిస్తున్నాయని, విఫలమైన విధానాన్నే మళ్లీ అమలు చేయాలని చూడటం అంటే ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా మూసివేయటానికి కంకణం కట్టుకున్నట్టేనని అన్నారు. 3, 4, 5 తరగతుల్ని ప్రభుత్వం ఎందుకు తరలిస్తుందో స్పష్టమైన విధానం ఏమీ లేదన్నారు. ఈ విధానం పేదలకు విద్యను అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకోవటమేనని విమర్శించారు. ఉర్దూ పాఠశాలల్లోని 3, 4, 5 తరగతుల్ని ఇతర తెలుగు మీడియం పాఠశాలల్లోకి తరలించటం తగదన్నారు. 3, 4, 5 తరగతుల తరలింపు విధానం ఉపసంహరించుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సిహెచ్.ఆదినారాయణ, ఎం.గోవిందు, కె.రంగారావు, ఎం.కోటిరెడ్డి ఉన్నారు.

# ఉద్యమాలతోనే కాపాడుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. విశాఖ ఉక్కుకు నష్టాలు రావడానికి గనులు లేకపోవడమే ప్రధానమ కారణమని, గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. టాటా, జిందాల్, మిట్టల్ స్టీల్ ప్లాంట్లకు మైన్స్ ఉన్నా విశాఖకు ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసి గనుల కేటాయింపుతోపాటు ప్రైవేటీకరణ యోచనను విరమించుకోవాలన్నారు. నల్లమడ రైతుసంఘం నాయకులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు మాట్లాడుతూ అనకాపల్లిలో నిర్మాణంలో ఉన్న ఉక్కు ఫ్యాక్టరీకి గనులు కేటాయించాలని కేంద్రాన్ని సిఎం కోరుతున్నారని, మరి విశాఖను ఏం చేయదలచుకున్నారని ప్రశ్నించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రత్యక్షంగా 60 వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి జీవనోపాధి చూపుతోందని చెప్పారు. దీని పరిరక్షణ కోసం ప్రాణత్యాగానికైనా వెనకాడబోమని, దీనిపై రాష్ట్ర మహాసభలో కార్యాచరణ రూపొందిస్తామని ఉద్ఘాటించారు. ప్రజలకు ఆర్థిక భారంగా మారిన విద్యుత్ స్మార్ట్ మీటర్లపైనా చర్చిస్తామన్నారు. అనంతరం సిపిఎం పట్టణ కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. సభ అనంతరం స్థానికి సిపిఎం కార్యాలయంలో జాతా నాయకులు బస చేశారు. శుక్రవారం ఉదయం బాపట్ల జిల్లా మార్టూరు, మేదరమెట్ల మీదుగా సాగనుంది. యడ్లపాడులో స్వాగతం పలికిన వారిలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, రైతు నాయకులు ఎన్.కాళిదాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, సిపిఎం మండల కన్వీనర్ జె.శంకరరావు, నాయకులు బి.పీటర్, పి.సుబ్బారావు, బి.గురుస్వామి, కె.రామారావు, పి.సాంబశివరావు, ఎన్.విజయలక్ష్మీ పాల్గొన్నారు.

# తొమ్మిదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం ఇవ్వగా వారు రాజశేఖర్‌ను కిందకి దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెంది ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. కుమారుడు మృతి సంగతి తెలుసుకున్న తల్లిదండ్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో ఆసుపత్రికి వద్దకు చేరుకున్నారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. రాజశేఖర్ తండ్రి సాంబయ్య వ్యవసాయం చేస్తూంటాడు. ఆయనకు ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు గుంటూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. చిన్నకుమారుడైన రాజశేఖర్ మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

(మొదటిపేజీ తరువాయి)

అప్పగించి రేషన్ బియ్యం విక్రయదారులు (మాఫియా) వారు వస్తారు. అప్పటి వరకు మీ వద్ద వుంచండని హుకుంజారీ చేస్తున్నారు. తమ వద్ద తిరిగి బియ్యం నిల్వ చేస్తే తాము అధికారులకు దొరికిపోతామని డీలర్లు వ్యతిరేకిస్తున్నా వారు ఊరుకోవడం లేదని పలువురు డీలర్లు వాపోతున్నారు. రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం చేస్తున్న వారు తాము అధికార పార్టీ నాయకులకు, జిల్లా అధికారులకు నెలవారీ మామూళ్లు ఇస్తున్నామని, మమ్మల్ని ఎవ్వరూ ఏమి చేయలేరని చెబుతున్నారు. గుంటూరు నగరంలో కొంత మందికి బినామీల పేరున, డ్వాక్రా మహిళల పేరున 10 నుంచి 20 డిపోలు ఉండటం వల్ల వీటి పరిధిలో రేషన్ బియ్యం పూర్తిస్థాయిలోదారి మళ్లుతున్నాయి. గుంటూరు నుంచి నేరుగా కాకినాడ పోర్టుకు, అక్కడి నుండి గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడుకు భారీగా తరలిపోతున్నాయి. డీలర్లుకు ప్రభుత్వం కమీషన్ చెలిస్తూనే వాహనదారులకు నెలకు రూ.21 వేలు చెల్లిస్తున్నారు. అయినా బియ్యం వినియోగదారులకు చేరడం లేదు. వినియోగదారుల వద్ద భయోమెట్రిక్ తీసుకుని తరువాత కిలోకు రూ.10 నుంచి రూ.12 వరకు చెల్లిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రూ.15 వరకు చెల్లిస్తున్నారు. వాహనదారులు తమ పరిధిలో ఉన్న కార్డులకు దాదాపు 100 బస్తాలు సరఫరా చేయాల్సి ఉంటే కేవలం ఐదారు బస్తాలు తెచ్చి సొమ్ములు ఇచ్చేసి బియ్యం ఇచ్చినట్టుగా వివరాలు నమోదు చేస్తున్నారు. ఈ విధంగా అక్రమాలు జరుగుతున్నాయని జిల్లా ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిసినా చర్యలు లేవు. వాహనదారుల వద్ద, అక్రమ వ్యాపారం చేసే వారి వద్ద నుంచి అధికారులు నెలవారీ మామూళ్లు తీసుకుని మిన్నకుండిపోతున్నారనే విమర్శలున్నాయి. వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్నాయి. అప్పట్లో వైసిపి ప్రజా ప్రతినిధులకు ముడుపులు ఇస్తే ఇప్పుడు టిడిపి ప్రజా ప్రతినిధులు లేదా వారి అనుచరులకు ముడుపులు ఇస్తున్నామని అక్రమార్కులు చెబుతున్నారు. అక్రమాలు నిరోధిస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీల నాయకులు మరింత రెట్టింపు ఉత్సాహంతో వీటిని ప్రోత్సహిస్తుందనే విమర్శలు లేకపోలేదు. తినడానికి వీలులేని బియ్యం ఇవ్వడం వల్ల వీటిని తిరిగి వాహనదారులకు ఇవ్వవలసి వస్తుందని వినియోగదారులు వాపోతున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలోని పలు రైస్ మిల్లుల్లో రేషన్ బియ్యం కలిపి సాధారణ బియ్యం విక్రయిస్తున్నారు. మాఫియాకు జిల్లాలోని పలు రైసు మిల్లుల వారు సహకరిస్తున్నారు. రేషన్ మాఫియా దారులపై పీడీ యాక్టు పెడతామని గతంలోనే పోలీసు ఉన్నతాధికారులు చేసిన ప్రకటన మాటలకే పరిమితమైంది. మంత్రి నాదెండ్ల మనోహర్ సొంత జిల్లాలోనే మాఫియా జడలు విప్పి నాట్యమడుతోంది. మంత్రి సమక్షంలోనే రెండు రోజుల క్రితం జరిగిన డిఆర్‌సి సమావేశంలో టిడిపి ఎమ్మెల్యేలు స్వయంగా బియ్యం అక్రమ వ్యాపారంపై ధ్వజమెత్తారు. బియ్యం వాహనాదారులకు ఇచ్చి సొమ్ములు తీసుకుంటున్న వినియోగదారులపై కూడా కేసులు పెట్టాల్సి ఉందని జిల్లా సరఫరా అధికారి కోమలి పద్మ మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించడం గమనార్హం. గుంటూరు నుంచి ఇద్దరు మాఫియా డాన్‌లు, డెల్టా నుంచి మరో మరొకరు, పల్నాడు నుంచి మరో ఇద్దరు మొత్తంగా ఐదుగురు అక్రమార్కులు ఉమ్మడి జిల్లా నుంచి గుజరాత్, తమిళనాడుకు పంపుతున్నారు. అయినా రెవెన్యూ, పౌరసరఫరాలు, విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్, పోలీసు అధికారులు ప్రేక్షతపాత్ర పోషించడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమని ఆరోపణలు అధికార పార్టీ ఎమ్మెల్యేల నుంచే విన్పిస్తున్నాయి. ఈ అంశంపై తాను సిఎంతో మాట్లాడతానని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పి ఎమ్మెల్యేలను సంతృప్తిపర్చడం విశేషం.

**డాక్యుమెంట్లు పోయినవి**

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం, పిడుగురాళ్ల గ్రామానికి చెందిన సాంబ్రసు అభిలాష్ S/o వెంకటేశ్వరరావు గారికి సంబందించిన ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ ఇంటి నుండి జిరాక్స్ కోసం రోడ్డు మీద వెళుండగా దారిలో పోయింది. దొరికినవారు ఈ కింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు
సెల్ : 8688511476, 9381483567

**మహారాజశ్రీ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్), గురజాల వారి కోర్టు నందు**
**ఐ.పి. నెం. 58/2024**

బిట్వీన్ :
కేతావత్ ధావూ నాయక్ .... పిటీషనర్
అండ్
కేతావత్ పెద హనుమంతు నాయక్ వగైరా ... రెస్పాండెంట్స్
To
1) Kethavath Peda Hanumanthu Naik S/o. Chatriya Naik, Hindu, aged 50 years, Cultivation R/o Door No 2-15 Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
2) Kethavath Bhavusingh Naik S/o. Chatriya Naik, Hindu, aged 45 years, Cultivation R/o Door No 1-120, Kotha pullareddy gudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
3) Kethavath Badli Bai W/o. Sakru Naik, Hindu, aged 70 years, Cultivation R/o. Door No. 1-134 Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
4) Mudavath Siva S/o. Balu Naik, Hindu, aged 30 years, Cultivation R/o. Door No. 2-8, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
5) Banavath Sankar Naik S/o. Butcha Naik Hindu, aged 40 years, Cultivation R/o. Door No. 1-137, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
6) Kethavath Isra S/o. Ramulu Naik, Hindu, aged 65 years, Cultivation R/o. Door No.2- 17, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
7) Kethavath Balu S/o. Bhimla Naik, Hindu, aged 55 years, Cultivation R/o. Door No. 1- 146,Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
8) Ganneboina Guravaiah S/o. Devaiah, Hindu, aged 60 years, Cultivation R/o. Door No. 2-66, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
9) Kethavath Balu Naik S/o. Gopi Naik, Hindu, aged 50 years, Cultivation R/o. Door No. 2-71, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
10) Kethavath Lalu Naik S/o. Chandriya Naik, Hindu, aged 55 years, Cultivation R/o. Door No. 1-99, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
11) Mudavath Sambli Bai W/o. Mantru Naik, Hindu, aged 35 years, Cultivation, R/o. Manchikallu Village, Rentachintala Mandal, Palnadu Dist. Gurazala JCJC
12) Potlapati Pitchi Reddy S/o. Peda Venkata Reddy, Hindu, aged 45 years, Business, R/o. Near Patti Factory, Sai Baba Temple, Macherla Town & Mandal, Palnadu Dist. Macherla JCJC
13)Mudavath Nanika Naik S/o. Bodka Naik, Hindu, aged 50 years, Cultivation R/o. Door No. 1-119, Kothapullareddygudem Village, Veldurthy Mandal, Palnadu Dist. Macherla JCJC
14) Official Receiver, District court campous, Guntur

పై నెంబరు ఐ.పి.ని మీపై పిటీషనరు దాఖలు చేసి తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరినందున శ్రీ కోర్టువారు మీ అందరికీ నోటీసులు పత్రికా ముఖంగా తెలియజేయవలెనని ఆర్డరు ఇచ్చినందున ది. 07-02-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు గారి ద్వారా గానీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయ వలసినదిగా కోరడమైనది.
**వాయిదాతేది : 07-02-2025**

ఇట్లు
**ఎన్.శ్యామలాదేవి,**
**పిటీషనర్ తరపు అడ్వకేటు,**
**గురజాల. సెల్ : 8096993546**

**డాక్యుమెంట్లు పోయినవి**

పల్నాడు జిల్లా, అమరావతి మండలం, నరుకులపాడు గ్రామం పొలానికి సంబంధించిన, డాక్యుమెంట్లు పోయినవి.
మానం తిరుపతిరావు, తండ్రి రామయ్యకు చెందిన డాక్యుమెంట్ నెంబర్ 641/1977 లో సర్వేనెంబర్ 64/A లో 3-17 సెంట్లు, 437/1983 సర్వే నెంబర్ 130/1A లో2-00 సెంట్లుకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు వ్యక్తిగత పనుల నిమిత్తం 22-1-2025 వ తేదీన గుంటూరు- అమరావతి బస్సులో ప్రయాణం చేస్తుండగా బస్సులో పోయినవి. పైన తెలిపిన నాకు సంబంధించిన డాక్యుమెంట్లు దొరికిన వారు ఈ క్రింది సమాచారానికి అందజేయాలని కోరుచున్నాను.

ఇట్లు
**మానం తిరుపతిరావు, తండ్రి : రామయ్య,**
**పాములపాడు గ్రామం, తాడికొండ మండలం,**
**గుంటూరుజిల్లా, ఫోన్ నెం : 9951046218**

**మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి**
**(సీనియర్ డివిజన్) వారి కోర్టులో**
**ఐ.ఎ.నెం.519/2022 ఇన్ ఓ.యస్.నెం.13/2019**

బిట్వీన్:
గడ్డం పద్మావతి ...పిటీషనరు/వాది
మరియు
సింహాద్రి భాగ్యమ్మ వగైరాలు
... రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు,
**R-13:** తోట శివ పార్వతి, భర్త అంకినీడు ప్రసాద్, నివాసం.వాటర్ ట్యాంక్ రోడ్, యర్రబాలెం గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.519/2022 యల్.ఆర్. పిటీషనులో 13వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసు అందజేయుటకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది: 05-02-2025 తేదికి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు సదరు పిటీషను తీర్మానించబడునని తెలియపరచడమైనది.
( శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**వాయిదా తేది:05-02-2025**

**వుయ్యూరు బాపిరెడ్డి,**
**ఈమని అశోక్ రెడ్డి,**
**పిటీషనరు/వాది తరపు అడ్వకేట్స్,**
**మంగళగిరి, గుంటూరు జిల్లా.**
**సెల్:9849531449,9247768630**

# మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి

**ప్రజాశక్తి - ఎఎన్‌యు**

నేటి యువత గాంధీ చూపిన అడుగుజాడల్లో నడిచి, సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ గంగాధరరావు పిలుపునిచ్చారు. గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు విశ్వవిద్యాలయం ఘన నివాళులర్పించింది. వీసీతోపాటు.. రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, గాంధీ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.సోమశేఖర్ తదితరులు జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు కె.వీరయ్య, ఎం.సురేష్ కుమార్, పి.సిద్ధయ్య, ప్రమీలారాణి తదితరులు పాల్గొన్నారు.

**పెదనందిపాడు:** మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని పెదనందిపాడు శాఖా గ్రంథాలయంలో నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు, గ్రంథాలయ నిర్వహకురాలు పి.సుభాషిణి తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహాసభల ప్రచార జాతాకు ఘన స్వాగతం పలుకుదాం..

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

నెల్లూరు జిల్లాలో ఫిబ్రవరి 1 నుంచి జరగనున్న సీపీఎం 27వ రాష్ట్ర మహాసభల జయప్రదానికి మూడు రోజుల క్రితం పోలవరంలో ప్రారంభమైన ప్రచార జాతా శుక్రవారం ఉదయం 10 గంటలకు నరసరావుపేట చేరుకోనుందని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ తెలిపారు. ప్రచార జాతాకు ఘన స్వాగతం పలికేందుకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 3వ తేదీ నెల్లూరు లో జరగనున్న కార్మిక వర్గ బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ నరసరావుపేట వస్తున్న ప్రచార జాతాకు స్వాగతం పలకడంతో పాటు... ఆర్టీసీ బస్టాండ్ మార్కెట్ యార్డ్ వద్ద జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు వక్తగా ప్రసంగిస్తారన్నారు.

### శ్రీ త్రికోటేశ్వరస్వామివారి దేవస్థానం, కోటప్పకొండ క్షేత్రము

నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన**

ఆర్.సి.నెం.ఎ1/24/2024-2, తేది: 29-01-2025

దేవదాయ ధర్మదాయశాఖ, పల్నాడు జిల్లా, నరసరావుపేట మండలం, కోటప్పకొండ క్షేత్రములో వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి దేవస్థానము కార్యాలయం బిల్డింగ్ ఆధునీకరణ మరియు రంగుల వేయుటకు షుమారు అంచనా విలువ రూ.20,00,000/- కొరకు ఆన్‌లైన్ టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్స్ ది 30-01-2025 ఉదయం గం॥10.00 నుండి ది 05-02-2025 మధ్యాహ్నం గం॥2.00 వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మిగతా వివరములకు http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయము పనివేళలలో సంప్రదించగలరు.

కోటప్పకొండ క్షేత్రము — వ్యవస్థాపక ధర్మకర్త — సం/-సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

ది 29-01-2025

### మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) భీమవరం వారి కోర్టులో

**O.S. No. 509/2022**

మీసాల చంద్రరావు ...వాది

మరియు

మీసాల సూర్యనారాయణ వగైరాలు ...ప్రతివాదులు

మూడవ ప్రతివాది:
సరిపల్లి సతీష్, S/o పాండురంగారావు, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

నాల్గవ ప్రతివాది:
సరిపల్లి విజయ రామతేజ, S/o లేట్: బాలకృష్ణ, మైనర్ అయినందున రిప్రజెంట్ అతని తల్లి ఆరవ ప్రతివాది శ్రీమతి సరిపల్లి సునీత W/o లేట్: బాలకృష్ణ, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

ఐదవ ప్రతివాది:
సరిపల్లి వికాస్ రామతేజ, S/o లేట్: బాలకృష్ణ, మైనర్ అయినందున రిప్రజెంట్ అతని తల్లి ఆరవ ప్రతివాది శ్రీమతి సరిపల్లి సునీత W/o లేట్: బాలకృష్ణ, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

ఆరవ ప్రతివాది:
శ్రీమతి సరిపల్లి సునీత W/o లేట్: బాలకృష్ణ, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

పై నెంబరు గ్రంథంలో 3వ ప్రతివాది అయిన సరిపల్లి సతీష్, 4వ ప్రతివాది అయిన సరిపల్లి విజయ రామతేజ 5వ ప్రతివాది అయిన సరిపల్లి వికాస్ రామతేజ మరియు 6వ ప్రతివాది అయిన శ్రీమతి సరిపల్లి సునీత గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారా ను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 11-02-2025 తేదీకి** వాయిదా అయి వున్నది. కావున 3వ ప్రతివాది అయిన సరిపల్లి సతీష్, 4వ ప్రతివాది అయిన సరిపల్లి విజయ రామతేజ 5వ ప్రతివాది అయిన సరిపల్లి వికాస్ రామతేజ మరియు 6వ ప్రతివాది అయిన శ్రీమతి సరిపల్లి సునీత గార్లు **ది. 11-02-2025 తేది ఉదయం 10:30 ని॥లకు తమ** అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలెను. లేని యడల సదరు 3వ ప్రతివాది అయిన సరిపల్లి సతీష్, 4వ ప్రతివాది అయిన సరిపల్లి విజయ రామతేజ 5వ ప్రతివాది అయిన సరిపల్లి వికాస్ రామతేజ మరియు 6వ ప్రతివాది అయిన శ్రీమతి సరిపల్లి సునీత గార్ల ను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**S.T.P.N. చక్రవర్తి**
వాది తరపు అడ్వకేట్
భీమవరం
సెల్: 98851 44494

భీమవరం
ది. 29-01-2025

### మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) భీమవరం వారి కోర్టులో

**I.A. No. 1398/2022 in O.S. No. 509/2022**

మీసాల చంద్రరావు ...వాది

మరియు

మీసాల సూర్యనారాయణ వగైరాలు ...ప్రతివాదులు

మూడవ ప్రతివాది:
సరిపల్లి సతీష్, S/o పాండురంగారావు, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

నాల్గవ ప్రతివాది:
సరిపల్లి విజయ రామతేజ, S/o లేట్: బాలకృష్ణ, మైనర్ అయినందున రిప్రజెంట్ అతని తల్లి ఆరవ ప్రతివాది శ్రీమతి సరిపల్లి సునీత W/o లేట్: బాలకృష్ణ, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

ఐదవ ప్రతివాది:
సరిపల్లి వికాస్ రామతేజ, S/o లేట్: బాలకృష్ణ, మైనర్ అయినందున రిప్రజెంట్ అతని తల్లి ఆరవ ప్రతివాది శ్రీమతి సరిపల్లి సునీత W/o లేట్: బాలకృష్ణ, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

ఆరవ ప్రతివాది:
శ్రీమతి సరిపల్లి సునీత W/o లేట్: బాలకృష్ణ, డోరు నెం: 4-1-2, గాంధీనగర్, గుంటూరు, గుంటూరు జిల్లా.

పై నెంబరు గ్రంథంలో 3వ ప్రతివాది అయిన సరిపల్లి సతీష్, 4వ ప్రతివాది అయిన సరిపల్లి విజయ రామతేజ 5వ ప్రతివాది అయిన సరిపల్లి వికాస్ రామతేజ మరియు 6వ ప్రతివాది అయిన శ్రీమతి సరిపల్లి సునీత గార్లు శ్రీయుత కోర్టు వారి ద్వారా ను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపినను తీసుకొనక, అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటన అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం **ది. 11-02-2025 తేదీకి** వాయిదా అయి వున్నది. కావున 3వ ప్రతివాది అయిన సరిపల్లి సతీష్, 4వ ప్రతివాది అయిన సరిపల్లి విజయ రామతేజ 5వ ప్రతివాది అయిన సరిపల్లి వికాస్ రామతేజ మరియు 6వ ప్రతివాది అయిన శ్రీమతి సరిపల్లి సునీత గార్లు **ది. 11-02-2025 తేది ఉదయం 10:30 ని॥లకు తమ** అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియ చేసుకొనవలెను. లేని యడల సదరు 3వ ప్రతివాది అయిన సరిపల్లి సతీష్, 4వ ప్రతివాది అయిన సరిపల్లి విజయ రామతేజ 5వ ప్రతివాది అయిన సరిపల్లి వికాస్ రామతేజ మరియు 6వ ప్రతివాది అయిన శ్రీమతి సరిపల్లి సునీత గార్ల ను పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**S.T.P.N. చక్రవర్తి**
వాది తరపు అడ్వకేట్
నరసాపురం
సెల్: 98851 44494

భీమవరం
ది. 29-01-2025

# హెల్మెట్ ధరించడం బాధ్యత..

**ప్రజాశక్తి-తెనాలిరూరల్**

ప్రస్తుతమున్న యాంత్రిక జీవితంలో వేగానికిస్తున్న ప్రాధాన్యత.. భద్రతకు ఇవ్వకపోవడంతో వాహన చోదకులు భారీ మూల్యం చెల్లిస్తున్నారని మూడో పట్టణ సీఐ రమేష్‌బాబు అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, తెనాలి డీఎస్పీ జగన్నాథరావు ఆదేశాలతో టూటౌన్ మహిళా పోలీసులు గురువారం హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. హెల్మెట్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ తెనాలి టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి రజకచెరువు, గాంధి చౌక్, చినరావూరు పార్కు, వహాబ్ రోడ్డు, కొత్తవంతెన, రైల్వే స్టేషన్, బస్టాండ్ మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాద మరణాలను అరికట్టేందుకు హెల్మెట్‌ను కచ్చితంగా దరించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా హెల్మెట్ వినియోగంపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. శిరస్త్రాణం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, తోటి ద్విచక్ర వాహనదారులుకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించాలని రెండవ పట్టణ ఎస్.హెచ్.ఓ కె.రాముల నాయక్ అన్నారు. కార్యక్తమంలో ట్రాఫిక్ ఎస్సైలు రాజ్యలక్ష్మి, బ్రహ్మయ్య, రూరల్ ఎస్సై ప్రతాప్, త్రీటౌన్ ఎస్సై ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎడ్ల పందేల పోటీలు

**ప్రజాశక్తి - రెంటచింతల**

కానుక మాత 175వ తిరుణాల సందర్భంగా మండల కేంద్రమైన రెంటచింతల సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎడ్ల పందాల పోటీలు మూడో రోజుకు చేరాయి గురువారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. బాపట్ల జిల్లా వేటపాలెం కి చెందిన శిరీష చౌదరి, శివకృష్ణ చౌదరికి చెందిన ఎడ్ల జత 4,500 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిని గెలుచుకుంది. మోదుగు రామిరెడ్డి పెదపరిమి, రామినేని రత్తయ్య చౌదరి చేబ్రోలు కంబైన్డ్ జత 4,049 అడుగుల దూరం లాగి ద్వితీయ బహుమతి.. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, ఏటుకూరి శ్రీనివాసరావు పల్నాడు జత 3,600 అడుగుల దూరం లాగి మూడవ బహుమతి దక్కించుకున్నాయి. కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన అనంతనేని శ్రీ కావ్య, శ్రీ మధు ఎడ్ల జాత 3487 అడుగుల దూరం లాగి, నాలుగో బహుమతి.. మేక అంజిరెడ్డి చండ్లగుండ్ల నకరికల్లు మండలం 3347 దూరం లాగి 5వ బహుమతిని గెలుచుకున్నాయి. మొత్తం పది జతలు పాల్గొనగా.. ప్రతి విభాగానికీ తొమ్మిది రకాల బహుమతులు ఇచ్చారు.

నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలానికి చెందిన శ్రీను యాదవ్ ఎడ్ల జత బండి లాగుతున్న సమయంలో కాడుమాను విరగడంతో మూడు నిమిషాల సమయం వృథా అయ్యింది.

## 'పాస్టర్స్ కాలనీ ఏర్పాటుకు సహాయ సహకారాలు'

**ప్రజాశక్తి-వినుకొండ :** వినుకొండ పాస్టర్స్ కాలనీ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించినందుకు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఏఐసీసీ నాయకులు ఏజీపీ జ్ఞానేశ్వరరావును నియోజకవర్గ ఏఐసీసీ అధ్యక్షులు రెవ కొత్త డేవిడ్ ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. కార్యక్రమంలో బుజ్జిబాబు, ప్రభుదాస్ పాల్గొన్నారు.

## జువాలజీ విభాగంలో ముగిసిన సదస్సు

**ప్రజాశక్తి - ఎఎన్‌యు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జువాలజీ, ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ టాక్సికాలజీ, ఇమ్యూనాలజీ అండ్ బయోడైవర్సిటీ' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆచార్య వి.వెంకటరత్నమ్మ మాట్లాడుతూ.. సదస్సులో వాతావరణ కాలుష్యం, కలుషిత వ్యర్థాల పరిణామాలు, వాటి నివారణ చర్యల గురించి చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, పరిశోధకులు తమ విలువైన సలహాలను అందించారని చెప్పారు. కార్యక్రమంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ మాజీ రెక్టార్ ఆచార్య ఎం.భాస్కర్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వీరయ్య, సదస్సు కో డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆచార్య ఎం.జగదీష్ నాయక్, కె.సుమంత్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ గోపాలరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటలకు మద్దతు ధర అందించాలి

**ప్రజాశక్తి - తాడికొండ**

పంటలకు మద్దతు ధర అందించి, రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్ ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. మండల రైతు సంఘ సమావేశం స్థానిక బస్టాండ్ వద్ద గురువారం నిర్వహించారు. ఎం.మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ.. తాడికొండ మండలంలో రైల్వే జోన్ కింద భూములు కోల్పోతున్న రైతులకు అధిక మొత్తంలో పరిహారం అందించాలన్నారు. పండించిన పంటకు మద్దతు ధర అందించే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. మండలంలోని కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు అందించాలని కోరారు. పాడి రైతులను కాపాడాలని, లీటర్‌కు రూ.5 చొప్పున ప్రోత్సాహకాలు అందించి, వారికి ఆర్థికంగా తోడ్పడాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షుడిగా అంజిరెడ్డి, కార్యదర్శిగా చింతల భాస్కరరావు, ఉపాధ్యక్షులుగా ఎర్ర నరసింహారావు, మనవ మోహన్‌రావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఇమ్మడి రామారావు, బాణావత్ భద్రయ్య, షేక్ సుభాని, మన్నవ సాంబశివరావు, ముక్కెర శ్రీరాములు, ఏడుకొండలు, శ్రీను, పిచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నాదెండ్ల పరామర్శ

**ప్రజాశక్తి-తెనాలి**

ఇటీవల రూరల్ పరిధిలోని అంగలకుదురు శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లెపాడు ప్రాంతానికి చెందిన యువతి చిలువూరి మాలతి(21) మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె కుటుంబాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.



## రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాష్ట్రాభివృద్ధి, సమాజసేవలో భాగస్వాములు కావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునకు కార్పొరేట్ కంపెనీలు, సేవా సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఒయాసిస్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజసేవలో ముందుండటం అభినందనీయమన్నారు. పట్టణంలోని రోటరీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ 18వ వార్షిక వేడుకల్లో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సేవాభావం కలిగిన కొందరు మహిళలను ఏకం చేసి, ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కందిమళ్ల జయలక్ష్మిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపకార వేతనాలు, ట్రై సైకిళ్లు, కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి తోట రాజా రమేష్, సంస్థ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - విజయపురి సౌత్

మాచర్ల మండల పలుగురాజుపల్లి సమీపంలోని న్యూటన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో విప్రో కంపెనీవారు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి, టీపీవో రామ్మోహన్ రెడ్డి తదితరులు వారిని అభినందించారు.

## 'అధికారం కోసమే అమలు సాధ్యం కాని హామీలు'

ప్రజాశక్తి-బెల్లంకొండ

అధికారం కోసమే కూటమి నాయకులు అమలు సాధ్యం కాని హామీలిచ్చి, ప్రజలను మోసగించారని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు విమర్శించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను తు.చ.తప్పకుండా నెరవేర్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలోనూ, ఆర్థికంగా ఇబ్బందులెదురైనా ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీనీ నెరవేర్చిన నాయకుడు అని తెలిపారు. చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక సాకులు వెతుక్కుంటున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు ప్రభుత్వ ఆర్థిక స్థితి బాగాలేదని.. ఉచితాలిస్తే శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేసింది వారేనని.. సూపర్ సిక్స్‌లంటూ అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టిందీ వారేనని విమర్శించారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చినప్పుడే జీఎస్‌టీ వసూలులో గానీ, జీడీపీ వృద్ధిరేట్లో గాని రాష్ట్రం మెరుగైన స్థితిలో ఉందని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండిట్లోనూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిందని తెలిపారు.

# గాంధీ మార్గం అనుసరణీయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

శాంతి, అహింసలనే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ చూపిన మార్గం అనుసరణీయమని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. జాతిపిత వర్ధంతి కార్యక్రమాన్ని సత్తెనపల్లిలో గురువారం నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో మహాత్ముని విగ్రహానికి ఎమ్మెల్యే కన్నా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెలినేడి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

**చిలకలూరిపేట :** శాంతియుత మార్గంలోనే దేశానికి స్వాతంత్ర్యం సముపార్జించిన మహాత్మాగాంధీ.. మళ్లీ ఇక్కడే పుట్టి, దేశాన్ని శాంతికాముకంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బేతంచర్ల రామ కోటేశ్వరరావు, విశ్రాంత లెక్చరర్ తోకల సాంబశివరావు, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం.రాధాకృష్ణ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గుర్రం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లి టౌన్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది దాసరి జ్ఞాన్ రాజ్‌పాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మునికి నివాళులర్పించారు. సబ్ జైల్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ నాయకులు ఎం.వేదాద్రి, షేక్ చాంద్ బాషా, కె.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**మాచర్ల రూరల్ :** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. వాసవీ క్లబ్ మాచర్ల చెన్నకేశవ, లక్ష్మీ చెన్నకేశవ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. స్వామి వివేకానంద సేవాశ్రమంలో గాంధీ విగ్రహానికి ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పల్నాడు జిల్లా :** అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత జాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన గొప్ప నాయకుడు మహాత్మా గాంధీ అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలోని జాతిపిత విగ్రహాలకు పూలమాల వేసి రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు, రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా సాంబశివరావు, తడికమల్ల బాల, తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పల్నాడు జిల్లా :** టిడిపి జిల్లా కార్యాలయంలో జాతిపిత విగ్రహానికి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గాంధీ వర్ధంతి సందర్భంగా పలుచోట్ల మహాత్ముని విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులర్పించారు. ఆ దృశ్యాలు...

## పకడ్బందీగా పాఠశాలల మ్యాపింగ్ ప్రక్రియ : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని 28 మండలాల విద్యాశాఖ అధికారులతో పాఠశాలల పునర్వ్యవస్థీకరణ (జీవో 117)కు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పకడ్బందీగా సిద్ధం చేయాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థుల సంఖ్య 60 దగ్గరగా ఉన్న పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలలుగా ప్రతిపాదించాలని, సుదూర ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను పిల్లలకు ఇబ్బంది లేకుండా యథాతథంగా కొనసాగించేందుకు ఆమోదం తెలిపారు. ప్రతి పంచాయతీని పరిశీలించి కనీసం ఒక మోడల్ పాఠశాల అయినా ఉండేటట్లుగా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడా ఏ పాఠశాలలనూ మూసి వేయట్లేదని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

### ముఖ్యమంత్రి ఆదేశాలతో ఇంటి నిర్మాణం

గత నెలలో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు యలమంద గ్రామానికి చెందిన పుల్లంగుల ఏడుకొండలుకు ఇంటిని మంజూరు చేశారు. సదరు ఇంటి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు గురువారం పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబందిత అధికారులకు, లబ్ధిదారునికి సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజినల్ అధికారిణి కె.మాధవీలత, తహసీల్దార్ కె.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

### గోనె సంచుల తయారీకి రూ.10 లక్షల ఆర్థిక సాయం

గోనె సంచుల తయారీకి గ్రూపులుగా ఏర్పడితే రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేస్తామని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. గురువారం తురకపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో గోనె సంచుల తయారీదారుల చిన్న తరహా పరిశ్రమలను పరిశీలించి వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. గోనె సంచుల తయారీకి మిషన్ల ఏర్పాటుకు గ్రూపులుగా ఏర్పడితే రూ 10 లక్షల వరకు ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. మాధవీలత, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి బాలూనాయక్, ఎల్‌డీఎం రాంప్రసాద్, నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, తహసీల్దారు వేణుగోపాలరావు పాల్గొన్నారు.

## 2న కరాటే బెల్టు టెస్ట్

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో గల గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వినుకొండ నియోజకవర్గ స్థాయిలో కరాటే బెల్ట్ టెస్టు ఫిబ్రవరి 2వ తేదీ నిర్వహించబోతున్నట్లు స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఇన్నారెడ్డి, మాస్టర్ షేక్ ఖాజా మొహిద్దీన్ గురువారం తెలిపారు. జపాన్ షితోరియో కరాటే స్కూల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దీనిని నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన కరాటే క్రీడాకారులు ఆ రోజున గుడ్ షెఫర్డ్ స్కూల్ వద్దకు ఉదయం 9 గంటలకు రావాలని కోరారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు కుటుంబాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం పరామర్శించారు. సత్తెనపల్లి మండలం గోరంట్ల గ్రామానికి చెందిన నందిగామ ఏలియా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమరేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు రవాణాశాఖ ఆధ్వర్యంలో స్థానిక నారాయణ టెక్నో పాఠశాలలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు రవాణా శాఖాధికారి కేఎల్ రావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శేషగిరిరావు, ఏజీఎం లక్ష్మణ్ రెడ్డి, ఏవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

రహదారి నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి, పెదకూరపాడు మండల టీడీపీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ అన్నారు. రూ.కోటిన్నర వ్యయంతో చేపడుతున్న కంభంపాడు - జలాల్‌పురం రహదారి నిర్మాణ పనులను ఏఈ రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరపనేని మురళి, ఏపీవో కోటేశ్వరరావులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. త్వరలో రహదారి వినియోగంలోకి రానుందని, వాహన చోదకుల కష్టాలు తీరిపోతాయని రమేష్ అన్నారు.

నెల్లూరు నిర్వహించే సిపిఎం రాష్ట్ర మహాసభకు

# 'రాజధాని నిర్మాణం - రాష్ట్ర అభివృద్ధి' జాతా

## కేంద్ర బడ్జెట్‌లో రాజధానికి నిధులు కేటాయించాలి - తాడేపల్లిలో జాతాను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

## మంగళగిరి, తుళ్లూరు, తాడికొండ, పెదకాకాని, గుంటూరులో పర్యటన - అడుగడుగునా అపూర్వ స్వాగతం

ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో రాష్ట్రానికి చిత్తశుద్ధితో అవసరమైన బడ్జెట్ కేటాయిం చాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహె. బాబురావు తెలిపారు.సిపిఎం రాష్ట్ర మమాసభల సందర్భంగా రాజధాని నిర్మాణం - రాష్ట్ర అభివృద్ధి జాతను తాడేపల్లిలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జాతాలో సిపిఎం శ్రేణులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరారు. ముందుగా తాడేపల్లి ప్రాంత సిపిఎం నాయకులు అమర జీవులు మేక అమరారెడ్డి, బండారు ముత్యాలు, వెన్నపూస మాలకొండ రెడ్డి విగ్రహాలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, సిఐటియు జెండాను సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు ఆవిష్కరించారు. అనంతరం సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. సభలో నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడారు. విభజన హామీ చట్ట ప్రకారం రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని దగా చేస్తున్నారని విమర్శించారు. రాజధాని ప్రాంతంలో అందరికీ ఉపాధి కల్పించి, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. రాజధానిని మూడు ముక్కలు చేస్తామని గత ప్రభుత్వం ప్రకటన చేసిన నేపథ్యంలో ఆ ప్రాంత రైతులు, ప్రజలతో కలిసి సిపిఎం ఒకే రాజధాని కోసం పోరాటం చేసిందన్నారు. రాజధాని అభివృద్ధి కోసం, మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి పేరుతో జాతాను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజక వర్గంలోనూ, తాడేపల్లి ప్రాంతంలో 2019లో లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. తాడేపల్లి ప్రాంతంలో సుమారు 40వేల ఇళు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోని పేదలతో వేయించారన్నారు. అమర జీవులు మేక అమరారెడ్డి, బండారు ముత్యాలు, వెన్నపూస మాల కొండారెడ్డి త్యాగాల ఫలితం గానే పేదలు నివాస ప్రాంతాలను ఏర్పరచుకున్నారని అన్నారు. కానీ ఇప్పటికీ 6000 మందికి పైగా ఇళ్ల పట్టాలు రావాల్సి ఉందన్నారు. గత సంవత్సరం కృష్ణానది వరదల కారణంగా సుందరయ్య నగర్ ప్రాంతంలో వెయ్యి కుటుంబాల ఇళ్లు నీట మునిగాయని, సిపిఎం చేసిన అనేక పోరాట ఆందోళన ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.290 కోట్లు కేటాయిస్తున్నామని ప్రకటన చేసిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు చొప్పున, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు చొప్పున అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, గృహ నిర్మాణ పథకం కింద రూ.ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి, ఈమని అప్పారావు, బూరుగ వెంకటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, వేముల దుర్గారావు, సిపిఎం తాడేపల్లి పట్టణ నాయకురాలు దొంతి రెడ్డి శ్రీనివాస కుమారి, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం తాడేపల్లి పట్టణ, రూరల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లినుండి ప్రారంభమైన జాతాలో ద్విచక్రవాహనాలతో సిపిఎం శ్రేణులు

జెండాను ఆవిష్కరిస్తున్న డి.శ్రీనివాసకుమారి

నివాళులర్పిస్తున్న నాయకులు సిహెచ్ బాబూరావు, నేతాజీ తదితరులు

కంతేరులో జాతా నాయకులను అభినందిస్తున్న సిపిఐ నాయకులు

ప్రజానాట్యమండలి కళాకారుల గేయాలాపన

మంగళగిరి సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

తుళ్లూరు ప్రచారంలో సిపిఎం నేతలు బాబురావు, ఎం.రవి తదితరులు

పెదకాకాని ప్రచార సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

ప్రజాశక్తి - మంగళగిరి

అమరావతి రాజధాని కి చట్టబద్ధత, రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంటు, విభజన హామీలు అమలు, రాష్ట్రానిక ప్రత్యేక హోదా కోరుతూ గురువారం రాజధాని నిర్మాణం.. రాష్ట్ర అభివృద్ధి జాత మంగళగిరి వచ్చిన సందర్భంగా అమరజీవి నిమ్మగడ్డ రామ్మోహన్‌వు విగ్రహం వద్ద సిపిఎం మంగళగిరి పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సిహెచ్ బాబురావు ప్రసంగించారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు తూట్లు పడడానికి చూస్తుందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ మొత్తంగా వివిధ రకాల భూముల్లో పేదలు ఇల్లు చేసుకొని నివాసం ఉంటున్నారని వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండా పోరాటాలతోనే ఈ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో, పట్టణాల్లో పేద ప్రజల కాలనీలు ఏర్పడ్డాయని అన్నారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రవి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో 20 గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని అన్నారు. రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్యకార్మికులకు నెలవారీగా వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. పోరాటం చేస్తేనే వేతనాలు వేస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో ఎస్ఎస్ చంగయ్య, సిపిఎం మంగళగిరి మండల రూరల్ కార్యదర్శి ఉద్దంటి దుర్గారావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటేశ్వర్లు, ఈమని అప్పారావు, తాడేపల్లి మండల రూరల్ కార్యదర్శి పి కృష్ణ, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, వై కమలాకర్, మాజీ సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు బి కోటేశ్వరి, ఐద్వా నాయకురాలు వల్లూరి భారతి, సిపిఎం పట్టణ నాయకులు ఏం చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు మాజీ ఎమ్మెల్యే నిమ్మగడ్డ రామ్మోహన్రావు విగ్రహానికి పూలమాలవేసి నాయకులు నివాళులర్పించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవగేయాలను ఆలపించారు.

**ప్రజాశక్తి - తుళ్లూరు :** రాజధాని నిర్మాణం.. రాష్ట్ర అభివృద్ధి జాత రాజధాని గ్రామాల్లో పర్యటించింది. మందడం, వెలగపూడి, మల్కాపురం, రాయపూడి మీదుగా జాతా తుళ్లూరు చేరుకుంది. జాతాకు స్థానిక సిపిఎం, పారిశుధ్య కార్మిక,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చారు. అనంతరం స్థానిక లైబ్రరీ సెంటర్ వద్ద నెల్లూరులో జరిగే మహాసభల ప్రాధాన్యత గురించి నాయకులు సిహెచ్ బాబురావు, వై నేతాజీ ,పాశం రామారావు, ఎం రవి తదితరులు ప్రసంగించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రాజధానిని కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలన్నారు. వైసిపి ప్రభుత్వం రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా మూడు రాజధానులు అని చెప్పి ప్రజలను మోసం చేయడం జరిగిందని అన్నారు. .ప్రజా రాజధానిని నిర్మించకపోతే రాజధాని రైతులు,ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని చెప్పారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే రాజధాని ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉండాలని,కానీ అందుకు విరుద్ధంగా పరిస్థితులు ఉన్నాయన్నారు. రాజధానిలో సి ఆర్ డి ఎ కార్యాలయాలు శాశ్వత మైనవని,వాటిల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులను మాత్రం ఔట్ సోర్సింగ్ సిబ్బంది అంటూ వారికి తక్కువ వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, బూరుగ వెంకటేశ్వర్లు, ఎం భాగ్యరాజు,పేరం బాబురావు,షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో మాట్లాతున్న ఈమని అప్పారావు

ప్రజాశక్తి - పెదకాకాని

రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం కాలం పైన గడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాశ్వత రాజధాని లేకపోవడం శోచనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ అన్నారు. రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి జాతా కార్యక్రమంలో భాగంగా గురువారం పెదకాకానిలో నేతాజీ మాట్లాడుతూ రాజధానికి నిధులు అప్పుగా కాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా ఇవ్వాలన్నారు. బిజెపి ప్రభుత్వం తిరిగి మూడోసారి అధికారంలోకి రావడం వల్ల దేశ ప్రజలకి ఒరిగిందేమీ లేదని ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విడుస్తున్నారని ధ్వజమెత్తారు. ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో నెల్లూరులో జరిగే రాష్ట్ర 27వ మహాసభలు రాజధానికి చట్టబద్ధత నిర్మాణం కేంద్ర ప్రభుత్వ గ్రాంటు విభజన హామీలు అమలు రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ పలు అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పాశం రామారావు, ఎం.రవి, ఈమని అప్పారావు, మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ ఉల్లంఘుల శివయ్య పార్టీ నాయకులు సానుభూతిపరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ

ప్రజా ఆమోదయోగ్యమైన రాజధాని నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు అన్నారు. సిపిఎం రాష్ట్ర 27 మహాసభలు నెల్లూరు జరుగుతున్న సందర్భంగా అమరావతి రాజధాని కి చట్టబద్ధత,విభజన హామీలు అమలు,రాష్ట్రానిక ప్రత్యేక హోదా కోరుతూ చేపట్టిన 'రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి జాత' గురువారం తాడికొండ చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంత గ్రామాలలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సిపిఎం కోరుతున్నదని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై నేతాజీ, పాశం రామారావు, ఎం రవి, రైతు సంఘం నాయకులు కంచుమాటి అజయ్‌కుమార్, చింతల భాస్కరరావు, బాణావత్ భద్రయ్య షేక్ సుభాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఉండవల్లిలో భూములివ్వని రైతుల భూములకు ప్యాకేజీ పెంచాలి

## జొన్న శివశంకరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు

**ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్**

కొండవీటి వాగు విస్తరణకు భూములు ఇవ్వని ఉండవల్లి రైతుల భూములకు అదనంగా ప్యాకేజీ పెంచాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు డిమాండ్ చేశారు. గురువారం ఎంటిఎంసీ పరిధిలోని ఉండవల్లిలో కొండవీటి వాగు విస్తరణకు భూములు ఇవ్వని రైతుల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం నాయకులు బుర్ర ముక్కు పద్మనాభరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు మాట్లాడుతూ ఉండవల్లి గ్రామంలో కొండవీటి వాగు విస్త

రైతులతో మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

రణకు భూ సమీకరణకు ఇవ్వాల్సిన రైతుల భూమి 720 ఎకరాల దాకా ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో భూముల ఖరీదు ఎక్కువగా ఉందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇస్తున్న ఎకరాకు 1450 గజాల స్థలానికి అదనంగా ప్యాకేజీ ఇవ్వాలని, ఇచ్చిన రైతులకు గ్రామంలోనే యు వన్ జోన్ కు కేటాయించిన స్థలంలో లేఅవుట్లు వేసి, ప్లాట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వాగు విస్తరణ క్రమంలో ప్లాట్లు ఇల్లు కోల్పోయే రైతులు,బాధితులతో సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దండమూడి దండమూడి సాంబశివరావు, బక్కి రెడ్డి, వీరస్వామి, జే రామలింగేశ్వరరావు, దాసరి సాంబ శివరావు, బోసిరెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్ నోటిఫికేషన్‌పై ఎమ్మార్వో సమీక్ష సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ శంకర్ బాబు

**ప్రజాశక్తి, పెదనందిపాడు**

ఉమ్మడి కష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా గురువారం పెదనందిపాడు మండల తహశీల్దార్ వారి కార్యాలయం నందు వివిధ రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. తహశీల్దార్ పి శంకర్ బాబు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందని, ఇప్పటినుంచి ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని తెలియజేశారు. మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలో 1592 గ్రాడ్యుయేట్ ఓట్లు ఇప్పటివరకు నమోదు అయ్యాయి అన్నారు. బ్యాలెట్ పద్ధతిలో ఎలక్షన్ జరుగుతుంది అని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీ నాయకులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగించాలని కోరారు. మద్యం, డబ్బు పంచితే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటి వాటి వద్ద ప్రచారాలు చేయకూడదని తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ లు స్వీకరిస్తారని, 11 వ తారీకు పరిశీలన, 13వ తారీకు వరకు విత్ డ్రా చేసుకునే అందుకు అవకాశం ఉంటుంది అన్నారు. ఫిబ్రవరి 27 వ తారీకు పోలింగ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని తెలియజేశారు. మార్చి 3 వ తారీకు లెక్కింపు ఉంటుందన్నారు. పోలింగ్ బూత్ లలో వసతులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ షేక్ కరిముల్లా, ఆర్ ఐ సాహితీ మోహన్, సిపిఎం పార్టీ నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, కొత్త వెంకటశివరావు, టిడిపి నాయకులు జంపని హనుమంతరావు, దివ్వి నాగరాజు, పెద్ది గోపి, సిపిఐ నాయకులు ముసునూరు రమేష్, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలపై వివిధ శాఖలతో సబ్ కలెక్టర్ సమీక్షా సమావేశం

**ప్రజాశక్తి తెనాలి**

మహాశివరాత్రి పర్వ దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ వి.సంజనాసింహ గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. వచ్చేనెల 26న శివరాత్రి సందర్భంగా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామం వద్ద క్వారీ లోని శ్రీ బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ళు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. యంయల్ సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున నిబంధనలకు లోబడి ఏర్పాట్లు చేయాలన్నారు. తిరునాళ్ళు జరిగే విధానం, అవసరమైన ఏర్పాట్లు , భక్తుల రాక తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాల కోటేశ్వర స్వామి తిరునాళ్ళు 24 , 25, 26 తేదీలలో జరుగుతుందని, రెండు లక్షలకు పైగా భక్తులు రావచ్చని ఆలయ కార్యనిర్వహణ అధికారి రామ కోటేశ్వర రావు వెల్లడించారు. తొలి రోజు పశువుల ప్రదర్శ నలు, రెండవ రోజు వాహనాల ప్రదర్శనలు, పొంగళ్లు వుంటాయని, చివరి రోజైన 26 వ తేది శివరాత్రి పర్వదినాన భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని తెలిపారు. తిరునాళ్ళ సందర్భంగా దేవాలయం వద్ద భక్తుల రద్దీ నివారణకు ఐదు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. ఎటువంటి తొక్కిసలాట జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీసు శాఖాధికారులకు దేవాలయం వద్ద సీసీ కెమెరాలు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. తిరునాళ్ళ సందర్భంగా ఆర్టీసి ప్రత్యేకంగా 45 బస్సులు ఏర్పాటు చేస్తుందని , ప్రతి నాలుగు నిమిషాల కొకటి చొప్పున తెనాలి – గుంటూరు నుండి బస్సులు రాకపోకలు సాగిస్తాయని తెనాలి డిపో మేనేజర్ రాజ శేఖర్ తెలిపారు. శివరాత్రి రోజున మాత్రం భక్తుల రద్దీ, ప్రభల కారణంగా తెనాలి నుండి క్వారీ వరకు, గుంటూరు నుండి నారాకోడూరు వరకు మాత్రమే బస్సులు నడుస్తాయని

అధికారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ సంజనా సింహ

తెలిపారు. మంచి నీరు , పారిశుధ్యం వంటి ఏర్పాట్లను, అప్రోచ్ రోడ్లకు జంగిల్ క్లియరెన్స్ చేయిస్తామని , మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని డివిజనల్ పంచాయితీ అధికారిణి స్వరూప రాణి తెలిపారు. తిరునాళ్ళకు ఐదు కిలోమీటర్ల దూరం పరిధిలో వున్న మద్యం షాపులను మూసి వేయడం జరుగుతుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. తిరునాళ్ళ ప్రదేశంలో దేవుని బొమ్మలు మినహా, రాజకీయ నాయకుల ఫోటోలు, ఫ్లెక్సీ లు లేకుండా చూడాలన్నారు. రోడ్ల వెంబడి పాట్ హోల్స్ పూడ్చాలని , భక్తులు క్వారీ గుంతల వైపు వెళ్ళకుండా బారీ కేడ్లు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఇది మొదటి సమన్వయ సమావేశం అని , రెండవ సమావేశం వచ్చే వారం క్వారీ దేవాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు.

# 'కృష్ణవేణి'లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాశక్తి-పల్నాడు జిల్లా**

స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల లో గురువారం నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టు వర్క్‌లను తయారు చేసి ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. ఆ ప్రాజెక్టుల పనితీరును పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు వివరించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల మనో వికాసానికి విద్యా వైజ్ఞానిక

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు

ప్రదర్శన ఎంతగానో దోహదం చేస్తాయని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుడతాయని తెలిపారు. మనిషి జీవితంలో ప్రతి దశలోనూ సైన్సు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. సైన్స్ లేనిదే జీవితం దుర్భరం అన్నారు. విద్యార్థులలోని సజనాత్మకతను వెలికి తీసే లక్ష్యంతో కళాశాలలో మూడు రోజుల నుండి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా విద్యార్థు లలో సైన్స్‌పై జిజ్ఞాస, ఆసక్తి పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయు లు కూడా విద్యార్థుల ఆసక్తికి అను గుణంగా సమాజానికి ఉపయోగ పడే ఆవిష్కరణల రూపకల్పనకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఎం ఆర్. కె.సతీష్ బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డి. యోగేశ్వరరావు జె. మల్లారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెక్నాలజీకి కేరాఫ్ నారా లోకేష్

**ప్రజాశక్తి మంగళగిరి**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పేద ప్రజల చెంతకు చేర్చిన ఘనత మంత్రి, స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్‌కు దక్కుతుందని తెలుగుదేశం పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు మాజీ కౌన్సిలర్ రంగశెట్టి నరేంద్ర (బాబి)అన్నారు. గురువారం ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందుబాటులోకి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదాయ, కుల, అడంగల్, పాస్‌బుక్, జనన, మరణ ధ్రువపత్రాల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో తమ ఇబ్బందులను యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దష్టికి ప్రజలు తీసుకువెళ్లారని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే లోకేష్‌వాటన్నింటికీ ఫుల్ స్టాప్ పెడుతూ, చరవాణిలో దరఖాస్తు చేసుకొని సులభతరంగా ధ్రువీకరణ పత్రాలను పొందేందుకు వాట్సఅప్ గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడినందుకు నారా లోకేష్‌కు అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మురుగుడు, వేమారెడ్డి

# వైసీపీలో గుంటూరు జిల్లా కీలక పదవుల భర్తీ

**ప్రజాశక్తి మంగళగిరి**

మంగళగిరి నియోజకవర్గం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పదవులు నూతనంగా ఆ పార్టీ అధిష్టానం పలువురికి పదవులు కేటాయించిందని మంగళగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సమన్వయకర్త దొంత రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుడు హనుమంతరావు పదవులను పార్టీ అధిష్టానం నియమించినట్లుగా గురువారం జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు.మాజీ ఎంపీపీ పచ్చల రత్నకుమారి జిల్లాఉపాధ్యక్షురాలు, ఈదులుమూడి డేవిడ్ రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి, దామర్ల కుబేర స్వామి జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి, సింకా గంగాధర్ రావు జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి, మల్లవరపు సుధారాణి జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి, మహమ్మద్ బాజీ షాహిద్ జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి, కసినేడి బాజీ గంగాధర్ నియోజవర్గ అధికార ప్రతినిధిగా జిల్లా పార్టీ నియమించిందని తెలిపారు.

రిలే దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

# 57వ రోజుకు ఎసిసి కార్మికుల రిలే నిరాహార దీక్షలు

**ప్రజాశక్తి- తాడేపల్లి రూరల్**

తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఎసిసి కార్మికుల రిలే నిరాహార దీక్షలను ఎసిసి కార్మిక పోరాట సాధన కన్వీనర్ కూరపాటి స్టీవెన్, ఏఐఎఫ్‌టియు నాయకులు కె ఆది నారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎసిసి కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ దీక్షలో వి లక్ష్మి, ఎస్.కె ఇమాంబి, టి దుర్గా భవాని, యు.రమణ, శారమ్మ, ఎం. శివకుమారి, కూర్చున్నారు. ఈ దీక్షలకు సంఘీభావంగా కూరపాటి స్టీవెన్, కే ఆదినారాయణ, బి అంకయ్య, సాంబశివరావు, వై యెహోషువ, ఏ కోటేశ్వరరావు, ఎన్ సుబ్బారావు, డి రమణ, ఏ విజయశ్రీ, బి సూరిబాబు, ఎస్.కె ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ

కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించిన ఆరోగ్య సిబ్బంది

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యూపీ హెచ్సీ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి అనూష మాట్లాడారు. కుష్టు వ్యాధిపై అవగాహన పెంచడానికి ప్రతి ఏడాది జనవరి చివరి ఆదివారం ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం జరుపుకుంటామని, మనదేశంలో జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి రోజున జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రస్తుతం ఈనెల 20 నుండి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వచ్చి సర్వే నిర్వహిస్తున్నారని, ప్రజలు వారికి సహకరించాలన్నారు. చర్మంపై స్పర్శ లేని మచ్చలు, కను రెప్పలు మూతపడకపోవడం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ కోల్పోవడం, చేతుల నుండి వస్తువులు, కాళ్ల నుండి చెప్పులు జారిపోవడం తదితర లక్షణాలు ఉంటే పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుష్టు వ్యాధిపై భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధి లక్షణాలను తొలి దశలోనే గుర్తించి మందులు వాడినట్లయితే, అంగవైకల్యం నుండి బయటపడవచ్చన్నారు. లక్షణాలు ఉన్న వారు సమీపంలోని హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ డీపీఎంఓ జోసెఫ్, ఎయిమ్స్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ సోహమ్, డాక్టర్ ఉత్కర్ష తివారీ, జేఆర్ సీఎఫ్ఎం డిపార్ట్మెంట్ వైద్యులు డాక్టర్ హాసిని, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత హెల్త్ సెంటర్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, వైద్యులు, హెల్త్ సెంటర్ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రమోషన్లు ఆపడం సరికాదు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి టౌన్ సెక్టార్ మీటింగ్లో గురువారం అంగన్వాడీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్ పోస్టుల్లో హెల్పర్లు దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలు పూర్తయినా గత ఏడాది కాలంగా ప్రమోషన్లు ఇవ్వకుండా ఆపడం సరికాదని అన్నారు. తక్షణమే వారందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా ఖాళీగా ఉన్న అన్వాడి వర్కర్ పోస్టుల్లో అర్హులైన హెల్పర్ల నియామకానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. అంగ న్వాడీల సమస్యలపై ఫిబ్రవరి 17, 18 తేదీల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో టీచర్లు హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణ్ రావు ప్రథమ ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు టి. శ్రీరాములు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు హేమలత, ఎ.కళ్యాణి పాల్గొన్నారు.

## ట్రాఫిక్కు అంతరాయంతో ప్రయాణికులకు ఇక్కట్లు

ట్రాఫిక్ అంతరాయంతో నిలిచిన వాహనాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

నిరంతరం అత్యంత రద్దీగా ఉండే తెనాలి విజయవాడ రహదారిపై దుగ్గిరాల పాతలాకుల వద్ద గురువారం మూడుసార్లు ట్రాఫిక్కు అంతరాయంతో ప్రయాణికులు ఇక్కట్లు పడ్డారు. ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో లారీ వంతెనకు గుద్ది రోడ్డుకు అడ్డంగా నిలవడంతో దాదాపు గంటన్నర సేపు ట్రాఫిక్ ఆగిపోయింది. కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం 12:30 సమయంలో భారీ వాహనం టైరు పగిలి రోడ్డుకు అడ్డంగా నిలవడంతో సంఘటన చోటు చేసుకుంది. అనంతరం మూడు గంటల సమయంలోనూ అదే ప్రాంతంలో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడడంతో ప్రయాణికులు గంటల కొద్ది పడిగాపులు కాయవలసి వచ్చింది. రోడ్డు విస్తరణ చేపడతామని పాలకులు చెబుతున్నారే తప్ప ఆచరణలో అమలు కావటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును విస్తరణ పనులు చేపట్టి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# నెల్లూరు మహాసభల కరపత్రాలు పంపిణీ

మహాసభల కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు నెల్లూరులో నిర్వహించనున్న సిపిఎం 27వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక సుల్తానాబాద్ పారిశ్రామిక వాడలో పార్టీ నేతలు గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మికులను ఉద్దేశించి సిపిఎం నాయకులు కొల్లిపర బాబుప్రసాద్ మాట్లాడుతూ గత మూడు రోజులగా సిపిఎం బస్సు జాతా తాడేపల్లి, మంగళగిరి, రాజధానిలో ప్రచారం నిర్వహిస్తుందని తెలిపారు. జాతా నేటి ఉదయం తెనాలి చేరుతుందని చెప్పారు. స్థానిక మార్కెట్ సెంటర్ అన్నాబత్తుని పురవేదిక వద్ద, ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర నాయకులు ప్రసంగించనున్నారని చెప్పారు. తెనాలి పట్టణ ప్రజలు జాతాకు స్వాగతం పలికి, జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. విడిపోవాలనుకున్నవారికి రాజధానిని అప్పగించి, కలిసి ఉండాలని కోరుకున్న మనకు చెంబుడునీళ్ళు, గుప్పెడు మట్టి ఇచ్చి అన్యాయం చేశారని వాపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రాజధానికి నిర్దిష్ట ప్రణాళిక లేకుండా పోయిందని అన్నారు. కేంద్రం నిధులు కేటాయించకపోవటం రాష్ట్రానికి తీరని ద్రోహమని చెప్పారు. విభజన చట్టంలో అంశాలు అమలుకు పూనుకోకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్రప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఏపి రైతుసంఘం నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నత్తనడక నడుస్తున్నట్లు, రైతాంగం పండించిన పంటలను కొనుగులు చేసే నాథుడు లేకుండా పోయారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని చెప్పారు. ఈ విషయాలన్నీ రాష్ట్ర మహాసభల్లో చర్చించి నిర్ణయాలు చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్ వలి, జి వెంకటసుబ్బయ్య, జి రాంబాబు, డి రత్నబాబు, మురళీకష్ణా రెడ్డి, టి కాశివిశ్వనాదం, జి ఏడుకొండలు, ఆర్ శివారెడ్డి, డి రమణారెడ్డి, కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళి

గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం మంగళగిరి పట్టణం బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, జిల్లా నాయకులు కాగితా స్వాతి గౌడ్, కే.హనుమంతరావు,

## టిడిపిలో చేరిన కార్పొరేటర్ పద్మావతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు చెందిన వైసిపి కార్పొరేటర్ అడకా పద్మావతి గురువారం టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తూ, పేదల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా గుంటూరు కార్పొరేషన్ నిధులతో పెద్దఎత్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, ఏ డివిజన్ ను కూడా నిర్లక్ష్యం చేయకుండా అభివద్ధి చేస్తున్నామని, 4ఏళ్లలో ఒక్క అడుగుపడని పనులను ఏడాది లోపే పూర్తి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి ఆకర్షితులై వస్తున్న కార్పొరేటర్లను మాజీ మంత్రి అంబటి రాంబాబు "పశువులు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని ఎమ్మెల్యే మాధవి ఖండించారు. గతంలో టిడిపి వారిని వైసిపిలో చేర్చుకున్నప్పుడు మీ బుద్ధి ఏమైందని ఆమె అంబటిని ప్రశ్నించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు చూస్తుంటే గురివింద గింజ సామెత గుర్తుకొస్తున్నదని ఎమ్మెల్యే గళ్ళ మాధవి ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్ యాదవ్,నిమ్మల వెంకట రమణ,సంకురి శ్రీనివాస్, శ్రీరామ్ రాజీవ్ ఆనంద్,తుమ్మల నాగేశ్వరరావు, అడక శ్రీనివాస్, ముత్తినేని రాజేష్, కుమ్మర క్రాంతి పాల్గొన్నారు

# అవినీతి చేయలేదని ప్రమాణం చేస్తారా

### అంబటిపై కేంద్ర మంత్రి పెమ్మసాని విసుర్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కార్పొరేటర్లను కొనడం లేదని తమను దేవునిపై ప్రమాణం చేయమని డిమాండ్ చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు వైసిపి ప్రభుత్వ హయంలో అవినీతి చేయలేదని ప్రమాణం చేస్తే తాము కూడా చేస్తామని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి 2024లో ఎంతో మంది టిడిపి నాయకులను వైసిపి వారు కొనలేదా అని ప్రశ్నించారు. కార్పొరేటర్లు తమ అభివృద్ధి చేసి పార్టీ మారితే అనైతికం అంటున్న అంబటి గుంటూరు పశ్చిమ మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరిని గతంలో వైసిపిలోకి ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. అప్పుడు నైతికత గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. అలాగే ఇంకా పలువురు నాయకులను ఎలా టిడిపి నుంచి వైసిపిలోకి చేర్చుకున్నారన్నారు. నైతికత గురించి అంబటి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. 2009లో జగన్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి చూసి అంబటి రాంబాబు వైసిపిలో చేరారా? అవినీతిలో భాగం కోసం చేరారా అని ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి మీద దేవుడి మీద ప్రమాణం చేసి చెప్తే , మేము ప్రమాణాలు చేసి చెస్తామని ఆయన స్పష్టం చేశారు.

## పెదకూరపాడు తహసిల్దార్గా ధనలక్ష్మి

ప్రజాశక్తి పెదకూరపాడు

పెదకూరపాడు మండల తహ సిల్దార్గా ఎన్ ధనలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమె నాదెండ్ల మండలం డిప్యూటీ తాసిల్దార్గా, పిడుగురాళ్ల మండల డిప్యూటీ తహసిల్దార్గా గతంలో పనిచేశారు. ప్రమోషన్ బదిలీపై పెదకూరపాడులో బాధ్యతలు చేపట్టారు. తహసిల్దారును వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది వీఆర్ఏలు స్వాగతం పలికి అభినందించారు.

## నైరా"లో 24మంది ఎ.ఎం.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు కొలువులు

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కర్నాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీ "నైరా"లో తమ కళాశాల విద్యార్థులు 24 మంది విద్యార్థులు రూ 3.50 లక్షల వార్షిక వేతనాలతోఉద్యోగాలు సాధించారని ఏఎంరెడ్డి స్మారక మెమోరియల్ కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాస రెడ్డి అన్నారు. నరసరావుపేట మండలం లోని పెట్లూరివారిపాలెం గ్రామ పరిధిలో ఎ.ఎం .రెడ్డి (ఇంజనీరింగ్) కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన అభినందించారు. ఈ సందర్భంగా శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ కంపెనీ ప్రతినిధులు తమ విద్యార్థులు వర్చువల్ డ్రైవ్ ద్వారా నిర్వహించిన ప్రక్రియలో ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. మల్లికర్జున్, డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కష్టారెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఎ.కిషోర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - దుగ్గిరాల

కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్ రామచంద్రయ్య విద్యార్థులను కోరారు. మండలంలోని పెనుమూలి గ్రామ హైస్కూల్లో గురువారం ఎస్టీయు రాష్ట్ర సంఘం రూపొందించబడిన స్టడీ మెటీరియల్స్ విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులచే మెటీరియల్స్ రూపొందించబడినదని విద్యార్థులకు బాగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఉస్సం ప్రసాద్ కార్యదర్శి ఎం మోహన్ కష్ణ మరియు మండల కార్యవర్గ సభ్యులు సిహెచ్ విజయరాజ్ ఎం నూరుల్ అన్సారి తదితరులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం ఎటువంటి తీర్మానం లేకుండా ముగిసినది. ముందు ప్రకటించిన ప్రకారం మండల అధికారులు మండలంలోని ప్రజా ప్రతినిధులు సమావేశ నికి హాజరయ్యారు. అయితే ఎంపీడీవో ఏ.శ్రీనివాసరావు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వచ్చిన%శీ%దు ఎటువంటి తీర్మానాలు లేకుండానే సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నవంబర్‌లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల 3వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను వీసీ కె.గంగాధరరావు గురువారం విడుదల చేశారు. పరీక్షలకు 9329 మంది హాజరవుగా 5198 మంది ఉత్తీర్ణులయ్యారని వీసీ తెలిపారు. పరీక్షల ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.anu.ac.inలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఫలితాలపై విద్యార్థులకు సందేహాలుంటే రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు సూచించారు. ఒక్కో జవాబు పత్రానికి రూ.1490ను 13వ తేదీ లోగా చెల్లించి కళాశాల ద్వారా డిగ్రీ పరీక్షల కో-ఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ కె.రత్నషీలామణి, రిజిస్ట్రార్ జి.సింహాచలం, డిగ్రీ పరీక్షల కో-ఆర్డినేటం ఎన్‌వి.కృష్ణారావు, ఒఎస్‌డి ఆర్‌విఎస్‌ఎస్‌ఎన్ రవికుమార్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ పి.సుధాకర్, కె.ధనలక్ష్మి, పరీక్షల నోడల్ ఆఫీసర్ ఆర్.ప్రకాష్‌రావు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానానికి ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని బాపట్ల, పల్నాడు, ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు డిఆర్‌ఓలు, తెనాలి సబ్ కలెక్టర్, ఇతర జిల్లా మండల అధికారులతో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై వెబెక్స్ ద్వారా గుంటూరు కలెక్టరేట్ నుండి గురువారం మాట్లాడారు. 29వ తేదీ నుండే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఫిబ్రవరి 10వ తేదీ వరకూ నామినేషన్లు దాఖలు, 11న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉప సంహరణ, ఫిబ్రవరి 27న ఓటింగ్ ఉంటుందని చెప్పారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ పోలింగ్ ఉంటుందన్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికలు సజావుగా చేపట్టేందుకు సంబంధిత అధికారులు ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ సూచించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో రాజకీయ నాయకుల చిత్ర పటాలు తొలగించాలన్నారు. రాజకీయ నాయకుల బ్యానర్లు , పోస్టర్లు వంటివి తొలగించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలను కప్పి ఉంచాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు జనవరి 31వ తేదీ వరకూ అవకాశం

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై గుంటూరు జిల్లా కలెక్టర్ సమీక్ష

వుందని తెలియజేస్తూ ఫిబ్రవరి 10వ తేదీలోపు వాటిని పరిశీలించి సంబంధిత ఎన్నికల అధికారి డిస్పోజ్ చేయాల్సి వుందని వివరించారు. పోలింగ్ స్టేషన్లను పరిశీలించి నివేదిక ఇవ్వాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో నిబంధనల మేరకు అన్ని వసతులూ ఏర్పాటు చేయాలని, పోలింగ్ గదులు విశాలంగా వుండి వెలుతురు బాగా వుండేటట్లు చూడాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల వివరాలు శుక్రవారం సాయంత్రం లోపు అందించాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటు చేసి శుక్రవారం సాయంత్రంలోపు వివరాలు అందించాలన్నారు. ఎన్నికలు పేపర్ బ్యాలెట్ ద్వారా జరుగుతాయని, బ్యాలెట్ బాక్సుల లభ్యత వివరాలు తెలపాలని చెప్పారు. వారి వద్ద వున్న బ్యాలెట్ బాక్సులను మరమ్మతులు చేపట్టి వాటికి బాగా ఆయిలింగ్ చేసి వివరాలు అందించాలన్నారు. సమావేశంలో జేసీ ఎ.భార్గవ్‌తేజ, డిఆర్‌ఓ షేక్. ఖాజావలి, జెడ్పీ సిఇఒ జ్యోతిబసు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌ల రద్దు కోసం 5న నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు

కార్మిక చట్టాలు రద్దు చేసి తెచ్చిన లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపులో భాగంగా ఫిబ్రవరి 5న అన్ని మండల, పట్టణ కేంద్రాలలో జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. గురువారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి.లక్ష్మణరావు, బి.ముత్యాలరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.అరుణ్, ఎం.హనుమంతరావు, ఎపిఎఫ్‌టియు న్యూ నాయకులు కె.కోటయ్య, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.రవి విలేకర్లతో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దు చేసి, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా లేబర్ కోడ్‌లు తేవడం కార్మికులకు ద్రోహం చేయటమేనని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించే విధానాలు చేపడుతున్నారని విమర్శించారు. విశాఖ ఉక్కు వంటి పరిశ్రమను ప్రైవేటుపరం చేసే విధానాలు అవలంబిస్తోందన్నారు. రోజు రోజుకి ఉపాధి తగ్గుతున్న నేపథ్యంలో ఉపాధి పెంపుదలకు చర్యలు చేపట్టకుండా, ఉన్న చట్టాలను కార్మికుల హక్కులను హరించే ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్‌ల అమలును తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## ఉర్దూ స్కూళ్లను నిర్వీర్యం చేసే చర్యలు మానుకోవాలి : ఆవాజ్

**ప్రజాశక్తి-గుంటూరు** : ఉర్దూ పాఠశాలలను తెలుగు మీడియం పాఠశాలల్లో విలీనం తగదని అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో 117 జిఒ వల్ల చాలా పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని తెలిపారు. తాజాగా కూటమి ప్రభుత్వం ఎవరితోనూ చర్చించకుండా ఎంఇఒల ద్వారా, డిఇఒల ద్వారా హెచ్‌ఎంలపై ఒత్తిడి తెచ్చి 3, 4, 5 తరగతుల విలీనం, ఉర్దూ పాఠశాలల విలీనానికి గోప్యంగా కసరత్తు చేస్తున్నారని తెలిపారు. ఉర్దూ భాష పరిరక్షణ కోసం తెలుగు మీడియం పాఠశాలల్లో విలీనం చేయొద్దని, అవసరమైతే ఉర్దూ మీడియంలోనే మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేయాలని, తెలుగు మీడియం పాఠశాలల్లో ఉర్దూ సెక్షన్ కూడా కొనసాగించాలని కోరారు.

సావనీర్ ఆవిష్కరిస్తున్న పటేల్, రత్తయ్య తదితరులు

## ఫార్మసీ సిలబస్‌ను డిజిటలైజ్ చేస్తాం

### విజ్ఞాన్ సదస్సులో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ పటేల్

ప్రజాశక్తి-గుంటూరు

రోజురోజుకూ పెరుగుతున్న పారిశ్రామిక అవసరాలు, సాంకేతికలకు అనుగుణంగా ఫార్మసీ సిలబస్‌ను డిజిటలైజ్ చేయబోతున్నామని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ప్రెసిడెంట్ డాక్టర్ మోంటుకుమార్ ఎం.పటేల్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్- ఎ ఫ్యూచరిస్టిక్ అప్రోచ్' అంశంపై మూడ్రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సును గురువారం ప్రారంభించారు. తొలుత సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను విడుదల చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన పటేల్ మాట్లాడుతూ పీసీఐ ద్వారా విద్యార్థులకు, అధ్యాపకులకు సరికొత్త సాంకేతికతలపై శిక్షణివ్వడంతోపాటు నైపుణ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రతినెలా 150 మంది విద్యార్థులకు శిక్షణ అందించడానికి వీలుగా శిక్షణా కేంద్రాన్నీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్యరంగంలో ఒక కొత్త దిశను ప్రవేశపెడుతోందని, ఇది రోగులకు సరైన చికిత్స అందించడంతోపాటు, అనవసరమైన దుష్ప్రభావాలను తగ్గించే అవకాశం కల్పిస్తుందని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు జరిగితే, ఆరోగ్య రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. జన్యు ప్రొఫైలింగ్, కచ్చితమైన చికిత్సలవైపు ప్రయాణిస్తున్నప్పుడు, రోగుల డేటాను రక్షించడం, సమానత్వాన్ని నిర్ధారించడం, నైతిక ప్రమాణాలను పాటించడం మన ప్రాధాన్యతగా ఉండాలని సూచించారు. న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎం.వెంకటరమణ మాట్లాడుతూ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ వల్ల జన్యుపరమైన విశ్లేషణ ద్వారా ఏ ఔషధం రోగికి అనుకూలమవుతుందో ముందుగానే అంచనా వేసి సరైన మందును అందించవచ్చన్నారు. పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్ అనేది వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తోందన్నారు. సదస్సులో ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్‌రెడ్డి, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావురత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

## మహిళా విద్యతో దేశం, ప్రపంచం అభివృద్ధి

- ఈ ప్రాధాన్యతను గుర్తించే పూలే దంపతుల అవిరళ కృషి
- పూలే అధ్యయన కేంద్రం జాతీయ సదస్సులో ఎఎన్‌యు వీసీ

సదస్సులో మాట్లాడుతున్న వీసీ కె.గంగాధరరావు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సమసమాజ స్థాపనకు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కృషి అనిర్వచనీయమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీలోని పూలే అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో 'మహాత్మా జ్యోతిరావు పూలే అండ్ సావిత్రి భాయిపూలే కాంట్రిబ్యూషన్ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ ఇన్ ఇండియా' అంశంపై రెండ్రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభ మైంది. కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. వీసీ మాట్లాడుతూ ప్రపంచంలో సగం మంది మహిళలు న్నారని, స్త్రీలు విద్యావంతులైతే దేశంతో పాటు ప్రపంచ అభివృద్ధి సాధ్యమవు తుందని చెప్పారు. 19వ శతాబ్దంలో పూలే దంపతులు సంస్కర ణలు తెచ్చారని, విద్య ప్రాధాన్యతను గుర్తించి దాని వ్యాప్తికి అవిరళ కృషి చేసి నేటికీ దుక్సూచిగా నిలుస్తున్నారని కొనియా డారు. వీరి కృషే లేకుంటే ఇప్పటి సమాజ మనుగడే ప్రశ్నార్థకంగా మారేదన్నారు. కాకతీయ యూనివర్సిటీ మాజీ వీసీ టి.రమేష్ కీలకోపన్యాసం చేస్తూ సమాజ మనుగడకు విద్యే ఆయుధమన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సాంఘిక అభివృద్ధి ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు పూలే దంపతులు చేసిన కృషి ప్రశంసనీ యమని చెప్పారు. జ్యోతిరావుపూలే తన గురువని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రకటించుకున్నారని గుర్తు చేశారు. కుల వివక్ష, జాతి వివక్ష లింగ భేదం లేకుండా ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. సమా నత్వం సాధించాలని, విద్యకు 6 శాతం జీడిపిని కేటాయించాలని పూలే ఆ రోజుల్లోనే సూచించారని తెలిపారు. పూలే ఆశయ సాధనకు అందరం నడుం బిగించాలన్నారు. రెక్టార్ కె.రత్నషీలా మణి మాట్లాడుతూ నిరక్షరాస్యత ఉంటే వృద్ధి కనిపించదని, మహిళ విద్య ప్రభావం ఆ కుటుంబంతోపాటు సమా జంపైనా చూపుతుందని అన్నారు. రిజిస్ట్రార్ జి.సింహాచలం మాట్లాడుతూ వర్సిటీలోని పూలే అధ్యయన కేంద్రం, అంబేద్కర్ అధ్యయన కేంద్రం, జగ్జీవన్ రామ్ కేంద్రం, గాంధీ అధ్యయన కేంద్రాలు కలిసి ఉమ్మడిగా సదస్సును నిర్వహించి సదస్సులో వచ్చే అంశాలను పుస్తక రూపంలోకి తీసుకురావాలని సూచించారు. సదస్సు డైరెక్టర్ ఎం.త్రిమూర్తిరావు మాట్లాడుతూ సద స్సుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒరిస్సా, తమిళనాడు వంటి రాష్ట్రాల నుంచి పరిశోధకులు హాజరై నట్లు తెలి పారు. ఆంధ్ర యూనివర్సిటీ సోషియా లజీ ప్రొఫెసర్ డి.రామారావు, సదస్సు కోశాధికారి కె.ధనలక్ష్మీ, దూర విద్యా కేంద్రం, అంబేద్కర్ అధ్యయన కేంద్రం డైరెక్టర్లు వి.వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, తులసీదాస్, బి.కోటియాదవ్ పాల్గొన్నారు.